ALL INDIA CENTRAL PARA - MILITARY FORCES EX-SERVICEMEN WELFARE ASSOCIATION
Regn. No. 636/07
www.aicpmfewa.org
*Regd. off :* Nellimukku, Thirumullavaram, P.O., Kollam, Kerala - 691012
ANDHRA PRADESH STATE COMMITTEE
*State. Off :* # 1-8-2/1, Daithavari Street, Railpet, **BAPATLA - 522 101**, Guntur Dist., A.P.
State President : **R. Srinivasa Rao : 9010605867**, State Secretary : **C.N. Surendra Babu : 9490613464**
CONSTITUTED FOR THE WELFARE AND REHABILITATION OF EX-SERVICEMEN, WIDOWS/ DEPENDENTS AND SERVING PERSONNEL OF THE ARMED FORCES OF UNION OF INDIA, UNDER MHA viz BSF, ASSAM RIFLES, CRPF, CISF, ITBP & SSB
Inspired by: Sardar Vallabhai Patel First Dy PM & Home Minister & Dr. APJ Abdul Kalam, 11th President of India

KENDRA PARA MILITARY VISHRANTHA SAINIKULA SANKSHEMA SANGAM CAPF Reg-No.10/2021

తేదీ: **12 నవంబర్ 2024**

# <u>ప్రకటన</u>

గౌరవ ఆంధ్రప్రదేశ్ విశ్రాంత పారామిలిటరీ(CAPF) జిల్లా అసోసియేషన్స్ ప్రెసిడెంట్స్ మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పారామిలిటరీ జవానులందిరికీ నమస్కారములు.

మిత్రులారా!

ఇందు మూలంగా తెలియచేయుట ఏమనగా ప్రస్తుతం మన రాష్ట్రము లో **<u>"కేంద్ర పారామిలటరీ విశ్రాంత సైనికుల సంక్షేమ సంఘం(CAPF)"</u>** రిజిస్ట్రేషన్ నెంబర్ 10/2021 తో క్రింద సూచించ బడిన సభ్యుల సమూహం తో రిజిస్టర్ అయ్యి నడుస్తుంది:-

1. శ్రీ రావూరి శ్రీనివాస రావు గారు- అధ్యక్షులు-CRPF
2. శ్రీ చిల్లర నాగ సురేంద్ర బాబు గారు- కార్యదర్శి –BSF
3. శ్రీ కొడాలి శ్రీధర్ గారు- సంయుక్త కార్యదర్శి –ASSAM RIFLES
4. శ్రీ శీలం సోమేశ్వర రావు గారు- ట్రెజరర్ –CRPF
5. శ్రీ షేక్ నూరుల్లా గారు- రాష్ట్ర కమిటీ సభ్యుడు-ASSAM RIFLES
6. శ్రీ షేక్ చాంద్ బాషా గారు- రాష్ట్ర కమిటీ సభ్యుడు-ITBP
7. శ్రీ బి కొండా రెడ్డి గారు- రాష్ట్ర కమిటీ సభ్యుడు-BSF

2. మేము (రాష్ట్ర కమిటీ) గత 4 సంవత్సరాలుగా పూర్తి స్థాయి లో మన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ మరియు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు సమయ సమయమున చేరవేస్తూనే ఉన్నాము. ఈ ప్రయాణం లో మమ్మల్ని ముందుంచి నడిపించిన ప్రతి ఒక్కరికి కమిటీ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు.

3. ముఖ్యంగా మీ అందరికి తెలియచేయుట ఏమిటంటే మన రాష్ట్ర కమిటీ ఏర్పడి వచ్చే **<u>26 జనవరి 2025</u>** కి 4 సంవత్సరాలు పూర్తి అయిపోతుంది. ( రెండు సంవత్సరాలు చొప్పున రెండు పర్యాయాలు). అసోసియేషన్ **BY LAWS (మూల సూత్రాలు)** ప్రకారం ప్రస్తుత కమిటీ యొక్క పదవీకాలం అనంతరం జనరల్ బాడీ మీటింగ్ ద్వారా కొత్త కమిటీ ని ఎన్నుకోవడం అనివార్యం. అంతే గాక కొత్త గా ఎన్నుకోబడిన కమిటీ తీర్మానాన్ని **<u>26 జనవరి 2025</u>** లోపు రాష్ట్ర రిజిస్ట్రార్ గారికి సమర్పించి రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంది.

4. ఇందు మూలం గా తెలియచేయుట ఏమనగా రాష్ట్ర కమిటీ ఎన్నిక **<u>08-12-2024, ఆదివారము</u>** నాడు గుంటూరు లోని రాష్ట్ర కార్యాలయం లో జరుపుటకు కమిటీ వారు నిర్ణయించారు.

5. ఈ ఎన్నిక ప్రక్రియ లో, నియమ నిబంధనల ప్రకారం "**QUORUM** " కొరకు అన్ని జిల్లాల పదాధికారులు తప్పనిసరిగా హాజరు కావలయును లేనిచో ఎన్నికల ప్రక్రియ కు భంగం వాటిల్లును.

6. కనుక అన్ని జిల్లాల పదాధికారులు **08-12-2024** (ఆదివారము) న గుంటూరు రాష్ట్ర కార్యాలయం లో జరుగు సర్వసభ్య సమావేశం కు హాజరయి ఈ కార్యక్రమం ని ఆహ్లాదకరమైన వాతావరణం లో జరిపించి జయప్రదం చేయవలసినది గా కోరుచున్నాము.

7. జిల్లా పదాధికారులు ఈ ఎన్నిక కొరకు వారి వారి జిల్లాలో సమర్థులైన వారి పేర్లు కొత్త కమిటీ కొరకు తెలియపలచ గలరు. అంతే గాక ఎవరైనా రాష్ట్ర కమిటీ లో పని చేయుటకు ఇంటరెస్ట్ ఉన్న సభ్యులు ప్రస్తుత కమిటీ కి తెలియపలచగలరు.

**మీటింగ్ జరుగు స్థలం : AP State Ex-Paramilitary Association Office,**
**Room No.5, Under Rlwy Bridge, Brodipet, Guntur**
**సమయం : 08-12-2024, 1000 hrs onwards**
**లంచ్ : 1-30PM**

ఎన్నికల ప్రక్రియ అనంతరం కార్యక్రమం, జనగణమన జాతీయ గీతం తో ముగించ బడును.

భవిష్యత్తు కార్యాచరణ లో భాగంగా శ్రీ K రామ్ మోహన్ నాయుడు, ఎం.పీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి వర్యులు మరియు శ్రీ T కృష్ణ ప్రసాద్, IPS, ఎం.పీ, బాపట్ల గార్ల ద్వారా శ్రీ బండి సంజయ్, ఎం.పీ, కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి గారి తో కలిసి మన రాష్ట్ర విశ్రాంత పారామిలటరీ జవాన్ల సంక్షేమం కొరకు నిధులు విడుదల కై కృషి చేయడం జరుగును.

**జైహింద్ -జై భారత్ -జై పారామిలటరీ(CAPF)**

**भारत माता**

**की जय !**

ఇట్లు

PRESIDENT / SECRETARY
KENDRA PARA MILITARY VISRANTH
SINEKULA SANSHEMA SANGAM
CENTRAL PARAMILITARY RETIRED
SERVICEMEN WELFARE ASSOCIATION
Reg.No.10/2021
67-8 ..., Dahita Variveedhi, Ramper
BAPATLA ...

CAPF
Reg.No.10/2021
KENDRA PARA MILITARY VISRANTHA SAINIKULA SANKSHEMA SANGAM